quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 202 | ఆదివారం, ఏప్రిల్ 14 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

### ఇండియన్ గేమర్‌లతో
# మోదీ చిట్‌చాట్
### - సరికొత్త శకానికి నాంది పలికిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** భారత దేశంలోని ప్రముఖ గేమర్లతో ప్రధాని మోదీ చిట్ చాట్ నిర్వహించారు. ప్రముఖ గేమర్లు అనిమేష్ అగర్వాల్, మిథిలేష్ పాటంకర్, పాయల్ ధరే, నమన్ మాథుర్?తో పాటు అన్షు బిష్త్ లు పాల్గొన్నారు. వీరితో కలిసి ప్రధాని మోదీ గేమ్ ఆడారు. దేశ చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో మోదీ సరికొత్త శకానికి నాంది పలికారు. యువతను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. గేమింగ్ పరిశ్రమ భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశంలోని ప్రముఖ గేమర్‌లతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. భారతీయ పురాణాల ఆధారంగా గేమింగ్ లను రూపొందించాలని ఉదాహరణకు పంచతంత్ర కథలను కీలకంగా చేసుకుని వీటిని రూపొందిస్తే ఎలా ఉంటుందన్న అంశంపై చర్చించారు. ఇలాంటి వాటిపై భారతీయులకు అమిత విశ్వాసంతో పాటు చలాకీ తనం కూడా బోధపడుతుందని వివరించారు. ఇలా చేయడం వల్ల ఆడే వారి సంఖ్య పెరిగి అందులో మహిళలను భాగస్వామ్యం చేయడంతో వారికి ఉపాధితో పాటు కెరియర్ ను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని చెప్పారు. భారతదేశంలో గేమర్స్ ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా చర్చ జరిగింది. గేమింగ్ అనేది ఒక ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అని ప్రముఖ గేమర్లు తెలిపారు. దీని వెనుక ఎంత యానిమేషన్ వర్క్ ఉంటుందో దాని గురించి మోదీకి వివరించారు. అయితే ఈ పరిశ్రమ గురించి బయట చాల మందిలో అనేక అపార్థాలు ఉన్నాయని వాటిపై మీ సమాధానం ఏంటని గేమర్లను అడిగారు మోదీ. నైపుణ్యం ఆధారిత గేమ్‌లను ఎంచుకోవడంపై కూడా స్పందించారు. అయితే మోదీ ప్రశ్నకు

మిగతా 5లో...

### నేడు బిజెపి
# మేనిఫెస్టో విడుదల
### - కాంగ్రెస్ హామీలకు దీటుగా రూపకల్పన
### - మోడీ,అమిత్‌షాల సమక్షంలో విడుదలకు సిద్ధం



**న్యూఢిల్లీ,ఏప్రిల్13:(క్విక్ టుడే) :** సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయ నుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో



విడుదల చేయను న్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్య ంలో మేనిఫెస్టోను సిద్దం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరిం చనున్నారు. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయ స్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలు స్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు రాగా.. ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చా యి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో-ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో-కోఆర్డినేటర్‌గా ఉన్నారు. వాటన్నంటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందిన కీలక హామీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేని ఫెస్టో భరోసా ఇవ్వనుంది.

మిగతా 5లో...

### కేటీఆర్, కేసీఆర్ లకు ఇంకా
# బుద్ధి రావడంలేదు
### - కేటీఆర్‌పై ధ్వజమెత్తిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ డమ్మీ క్యాండిడేట్ అని కేటీఆర్ దురహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి సీతక్క కేటీఆర్‌పై ధ్వజమెత్తారు. కేటీఆర్ దురహంకారీ,ఆడవాళ్ళు అంటే గౌరవం లేదని, బొజ్జు, సుగుణ లాంటి అనామకులే ఈ రోజు మిమ్మలిని ఓడించారన్నారు. తెలంగాణ ప్రజల

మిగతా 5లో...



## ఇడి కేసులపై సుప్రీంలో కేజ్రీ సవాల్

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** లిక్కర్ పాలసీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసు లో ఈడీ అరెస్టు, రిమాండ్‌ను సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఈనెల 15న సుప్రీంకోర్టు లో విచారణ జరు గనుంది. ఈడీ అరెస్టును సమర్థిస్తూ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ సవాలు చేశారు. మనీలాండిరింగ్ కేసులో గత నెలలో కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయగా, ఏప్రిల్ 15వ తేదీ వరకూ ఆయనను ఢిల్లీ కోర్టు జ్యుడిషియల్ కస్టడీకి పంపింది. కేజ్రీవాల్ అరెస్టు చట్టనిబంధనలకు లోబడే ఉందంటూ

మిగతా 5లో...

### ప్రణాళికాబద్ధంగా
# తాగునీటి సరఫరా
### - ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
### - ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తాగునీటి సరఫరాలో ప్రజ లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుం టున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూరు సమీపంలోని కాగ్నా నది నుండి త్రాగు నీరు అందించే పంప్ హౌస్‌నుజిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత

మిగతా 5లో...

### గతంకన్న ఈసారి కాంగ్రెస్‌కి
# ఎక్కువ సీట్లు వస్తాయి
#### తమిళనాడు, కేరళలో కూటమిదే విజయం
#### కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం



**న్యూఢిల్లీ,**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఎక్కువ సీట్లు వస్తాయని, 2019 ఎన్ని కలతో పోలిస్తే 2024లో సీట్లు పెరుగుతా యని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదం బరం శనివారం అన్నారు. తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి అద్భుత విజ యాలను సాధిస్తుందని జోస్యం చెప్పారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. హిందూయిజం, హిం దువులు ప్రమాదంలో ఉన్నారని చూపడం

మిగతా 5లో...

### బిఆర్ఎస్‌కు ఓటేస్తే
# మూసీలో వేసినట్లే
### ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు





**హైదరాబాద్,(క్విక్ టుడే) :** బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేన ని కేంద్ర మంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 5లో...




#### స్టాలిన్ కోసం స్పెషల్ స్వీట్
## నేరుగా షాప్‌కు వెళ్లి కొన్న రాహుల్

**చెన్నై,(క్విక్ టుడే) :** తమిళనాడు పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి ఓ 'స్వీట్ గిఫ్ట్' తీసుకున్నారు. ఆ కానుకను అందుకున్న సీఎం, రాహుల్ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. కోయం బత్తూరులో స్టాలిన్‌తో కలిసి

మిగతా 5లో...

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13. (క్విక్ టుడే) :**

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, అన్ని ఉద్యోగాల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంచుకోవడం గౌరవప్రదమని పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ అన్నారు. శనివారం నల్లగొండ మండలం అప్పాజీపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు కల్వేటి రమాదేవి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఉపాధ్యాయురాలు కల్వేటి రమాదేవి విశ్వనాథ్ దంపతులను సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో సబార్డినేట్ గ పనిచేసి రిటైర్ అయిన బేగంను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో రంగుల వెలుగులు నింపి వారి సంపూర్ణ ఎదుగుదలకు అక్షరాలతో రంగులు వేస్తారని పేర్కొన్నారు ఏ రకమైన వృత్తిలో రాణించాలన్న ఆ వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్ కుమార్, పిఆర్ టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, నల్లగొండ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీపతి, లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు



శ్రీనివాస్ గౌడ్ శ్రీను, యూటిఎఫ్ మండల అధ్యక్షుడు జంపాల మీనయ్య, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి ,ఉన్నత పాఠశాల హెచ్ఎం శైలజ, ప్రైమరీ హెచ్ ఎం మల్లికార్జున్ , ఉద్యోగ సంఘ నాయకులు ఎర్రబోతు యాదగిరి రెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ ఇందిరలు , ఉపాధ్యాయులు శ్రీవిద్య, ధనలక్ష్మి, సుమ, వెంకట్ రెడ్డి నాగమణి, రమాదేవి, సునిత ,జనార్దన్, గిరిబాబు , సత్యనారాయణ రెడ్డి, రమాదేవి కుటుంబ సభ్యులు సాయి పణీంద్ర, కూతురు సాయి మౌనిక, అల్లుడు హరీష్, పాఠశాల మాజీ వైస్ చైర్మన్ చెరుకు భాగ్యలక్ష్మి, కమిటీ సభ్యులు చిక్కుల్ల ప్రశాంతి , ఆయా కాంప్లెక్స్ ల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, ఆటో యూనియన్ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల దృష్ట్యా రౌడీ షిటర్లకు కౌన్సెలింగ్

## సత్ప్రవర్తన కలిగిన వారికి రౌడీ షీట్ తొలగింపు - నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13. (క్విక్ టుడే) :**


రాబోయే పార్లమెంటు ఎన్నికలు,శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండుగల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం పాల్పడే అవకాశమున్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్, గత ఎన్నికలలో గొడవలో సంబంధం ఉన్న వారిపై నిఘా ఏర్పాటు చేస్తూ జిల్లా పరిదిలో ఇప్పటివరకు 354 కేసులలో 693 మందిని బైండోవర్ చేశామని జిల్లా ఎస్పీ చందన దీప్తి తెలిపారు. శనివారం జిల్లా టాస్కోర్స్ కార్యాలయంలో ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా పరిదిలో వివిధ కేసులలో ఉన్న దాదాపు 80 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిం ది.జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు.



ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు. ఎవరైన బైండవర్ ను ఉల్లంఘించి మళ్ళీ నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (%ూణ% యాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తనతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారిపై ఉన్న రౌడీ సీట్లు తొలగించడానికి కృషి చేస్తామని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో జిల్లా పరిధిలో గల రౌడీ షీటర్ లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు.

# నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

## నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్




**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13. (క్విక్ టుడే )**

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అధ్వర్యంలో కోర్టు డ్యూటీ అధికారులకు ఎన్డీపీయస్ కేసులలో శిక్షల పురోగతి పైన శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి కేసులో తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న ఎన్డిపియస్,డ్రగ్ కేసులలొ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సరైన ఆధారాలు సేకరిస్తూ నిందితులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా సాక్షులను, నింధితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డిఎస్పీ సైదా,సిఐ సైదులు, ఐటి సెల్ సిబ్బంది,జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### నల్లగొండ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13. (క్విక్ టుడే) :** అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గత రాత్రి కురిసిన అకాల వర్షం దృష్ట్యా శనివారం ఆయన ఆర్జల బావి, ఎస్ఎల్బీసీ, కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మాలిక సదుపాయాలు కల్పించాలని, వర్షానికి ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, సారసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## తైక్వాండో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శిక్షణ మెటీరియల్ అందజేత





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13.( క్విక్ టుడే ) :** శారీరక దృఢత్వంతో పాటు, ఆత్మరక్షణ కోసం తైక్వాండో ఎంతో ఉపయోగపడుతుందని గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుప్త అమిత్ రెడ్డి అన్నారు. శనివారంనల్గొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో కోచ్ ప్రణీత్ ఆధ్వర్యంలో టైక్వాండో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తన ట్రస్టు తరుపున శిక్షణ మెటీరియల్ అందజేసి, శిక్షణ క్లాసులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ నాయకులు నాగులవంచ వెంకటేశ్వర్ రావు,శ్రీరామదాసు హరి కృష్ణ, పి ఏ రాం ప్రసాద్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు .

## ఉద్యమాలు, పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గాలు

### టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి. ఎం రాజశేఖర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 13. (క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి టిఎస్‌యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి దశాబ్ద కాలంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పోరాట పంథాలో ఎనలేని కృషి చేస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతున్న ఏకైక సంఘం



టిఎస్‌యుటిఎఫ్ అన్నారు. నూతన రాష్ట్రం ఏర్పాటైనప్పటికీ పాలకుల వర్గ స్వభావం కారణంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావట్లేదని, రానున్న రోజుల్లో గత ఉద్యమ స్ఫూర్తితో నిక్కచ్చిగా పోరాడి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ ముందుంటుందని తెలిపారు.టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ గత పదేండ్ల కాలంగా ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం అయిందని, ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ , కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి , జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ,రమాదేవి, జిల్లా నాయకులు యం.మురళయ్య, పగిడిపాటి నరసింహ, ఎరనాగుల సైదులు,ఇప్తికార్ అలీ, సి.హెచ్.రవి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పాలనలో దళితులపై పెరిగిన దాడులు

### బిజెపి చెర నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి సామాజిక విశ్లేషకులు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13. (క్విక్ టుడే) :** సామాజిక సాంస్కృతిక విప్లవాలకు నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను పాలకులు కనుమరుగు చేస్తున్నారని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ ట్రస్ట్ భవన్ లో మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలంకరణ చేయడం జరిగింది. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని కార్డియాలజీ డాక్టర్ పగిళ్ల ధరణిధర్ ప్రారంభించారు. నల్లగొండ ప్రభుత్వ దవాఖాన రక్తనిధి కేంద్రానికి దాతల ద్వారా సేకరించారు. అనంతరం "77 ఏళ్ల స్వతంత్ర భారతం దళితుల స్థితిగతుల"నే అంశంపై జరిగిన సదస్సుకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సామాజిక విశ్లేషకులు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ ఈ దేశంలో వెనుకబడిన దళితులకు, ఆదివాసులకు, ప్రత్యేకమైన హక్కులు కావాలని పూలే అంబేద్కర్ లాంటి మహనీయులు కొట్లాడితే వారి హక్కులనే కాలరాయడమే టార్గెట్ గా పెట్టుకొని బిజెపి పాలిస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో దళితుల పైన ఆదివాసీల పైన దాడులు తీవ్రతరం అయ్యాయని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికలే స్పష్టం చేస్తున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం కొత్త కార్మిక చట్టాలను తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు లాభాలను చేకూరుస్తుందని వారన్నారు.ఈ దేశంలో బిజెపిని నియంత్రించి లౌకిక శక్తులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుషరాములు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు,ప్రముఖ అడ్వకేట్ దర్శనం నరసింహ,విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు,ఎంఎస్పి జిల్లా అధ్యక్షు డు బకరం శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన గౌడ్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి,మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అద్దంకి రవీందర్,ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్,ఎం వి ఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్,అభిలాష్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ పేరుకే అభిలాష్,ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సైదులు చాకలి ఐలమ్మ ట్రస్ట్ బాధ్యులు బొల్లెపల్లి మంజుల,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొడిరెక్క మల్లన్న,గాదే నరసింహ బొల్లు రవీందర్ కుమార్ పెరికే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవుల రామన్న యాదవ్ జన్మదిన వేడుకలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 13. (క్విక్ టుడే) :** కీర్తిశేషులు ఆవుల రామన్న యాదవ్ జన్మదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ టౌన్ లో రామన్న యాదవ్ మిత్రమండలి, యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, రామన్న యాదవ్ మిత్రులు మాట్లాడుతూ రామన్న యాదవ్ యొక్క స్ఫూర్తిని తన ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని అన్నారు. తను చిన్నతనంలోని సేవా కార్యక్రమాలు అలవర్చుకొని యూత్ ఇన్స్పిరేషన్ గా ఉన్నాడని అందుకే ఈరోజు మా మధ్య లేకున్నా తన లక్ష్య సాధన మార్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదగా బెస్ట్ బ్లడ్ డొనర్ అవార్డు కూడా రామన్న యాదవ్ తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో,మాతంగి అమర్, తిరుమల రాము, సిరిగిరి సురేష్ రెడ్డి,కన్నెబోయిన సైదులు యాదవ్,బల్లెం ప్రవీణ్ కుమార్, రుద్ర వెంకటేశ్వర్లు,పున్న సత్యం,సల్ల సైదులు యాదవ్, కొండ నాయక్,చిలుక జాన్ రెడ్డి,చామకూరి శేఖర్ గౌడ్,ఆవుల నాగరాజు,ఎడ్ల సురేష్,కంభం రవి, ఎడ్ల లింగస్వామి, చింతకాయ లింగస్వామి, కొండేటి మహేష్, కాసాని రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వినాశన బీజేపీని ఓడించండి

### ప్రజల కోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ ని గెలిపించండి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13. (క్విక్ టుడే) :** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల్ని ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి .ఏం.డి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. శనివారం కట్టంగూర్ మండల పరిధిలోని మునుకుంట్ల లో ఉపాది హామీ కూలీలను కలిసి, ఇస్మాయిల్ పల్లి లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఒకవైపు మతోన్మాద విధానాలు, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి,ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారాలు వేస్తున్న బిజెపికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ తీవ్రమైన కరువుతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని కాంగ్రెస్ కు కూడా ఎన్నికల్లో తగిన బుద్ధి



చెప్పాలన్నారు, మొన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పరిపాలించి ప్రజల నుండి దూరమైందని నేడు మళ్ళీ అధికారం నిలబెట్టుకోవడం కోసం మాయమాటలు చెబుతూ ముందుకు వస్తున్నారని వీరందరినీ ఓడించాలని నిరంతరం ప్రజా సమస్యలపై రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, పరిశ్రమల కాలుష్యంపై, మూసి జల కాలుష్యంపై, ధరల పెరుగుదలపై అనేక పోరాటాలు నడుపుతున్న సిపిఎంకు, సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ కి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడే వారు ఎంపీగా గెలవడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రజలంతా ఒకసారి ఆలోచించి ఈ పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, కట్టంగూర్ జోన్ కన్వీనర్ కట్ట బక్కయ్య, జాల రమేష్, ఊట్కూరి యాదయ్య, ఊట్కూరి సుజాత శ్రీను పెంజర్ల కృష్ణ ,జాల ఆంజనేయులు, గోగిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ మండల్ వర్ధంతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13. (క్విక్ టుడే ) :** బీసీ సంక్షేమ, ఉద్యోగ, యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం బిపి మండల్ వర్ధంతి సందర్భంగా వారికి నల్లగొండ పట్టణంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న మండల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ,ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ లు మాట్లాడుతూ సామాజికంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్న కులాలను తరగతులను గుర్తించడానికి 1979 సంవత్సరంలో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం రెండవ వెనకబడ తరగతుల కమిషన్ బీపీ మండల్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసింద చేసిందని కమిషన్ 1931 సంవత్సరంలో బ్రిటీష్ వారి హయాంలో జరిగిన జనాభా లెక్కల ప్రకారం వెనుకబడిన తరగతుల జనాభా 52 శాతం గా ఉందని గుర్తించి వారికి 27% రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగాల్లో కల్పించాలని సూచిస్తూ మొత్తం 40 అంశాలను తో కూడిన రిపోర్టును ప్రభుత్వానికి అందజేసింది అందజేసిందని.ఈ 27% ఓబిసి రిజర్వేషన్లను కూడా 1989లో ఏర్పడినటువంటి వీపీ సింగ్ ప్రభుత్వం అమలు చేసింది. అమలు చేసిందని ఓ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ విపి సింగ్ నిర్ణయం తీసుకున్న తరువాత జరిగిన పరిణామాలు మనకు తెలిసిందే. తెలిసినవే అని చివరికి వారి ప్రభుత్వం కూలిపోయిందని ఓ బి సి రిజర్వేషన్లు సరైనదే అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కనీసం 27 శాతం రిజర్వేషన్ పొందుతూ ఉన్నాం అన్నారు . కావున మనకు అంతటి మేలు చేకూర్చిన బీపీ మండల మండల్ కి జోహార్లని వారు పేర్కొన్నారు. అందుకే అందరం కలిసి నల్లగొండలో వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్,బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు,బి సి టి యు జిల్లా అధ్యక్షులు కొన్ని శంకర్ గౌడ్, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న యాదవ్,యువజన సంఘం పట్టణ అధ్యక్షులు చెరుపల్లి సదాశివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల అధ్యక్షుడిగా తోకల రమేష్



**చెన్నూర్, ఏప్రిల్ 13. క్విక్ టుడే న్యూస్ :** తెలంగాణ మాల మహానాడు చెన్నూరు మండల అధ్యక్షుడుగా తోకల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేష్ రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోకల రమేష్ మాట్లాడుతూ, తనకు ఇచ్చిన ఈ భాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, తమ హక్కులకై పోరాడుతూ మాలల బలోపేతానికి కృషి చేస్తానని, మహనీయుడు అంబేద్కర్ ఆశయసాధనకై ఆయన చూపిన బాటలో నడుస్తామని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కుంబాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి మల్లన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధూకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దమ్మ నారాయణ, చెన్నూరు మండల నాయకులు తిరుపతి, సమ్మయ్య, సారయ్య, సురేందర్, మొగిలి, స్వామి పాల్గొన్నారు.

# మాట ముచ్చట



**జగిత్యాల ప్రతినిధి :**
పట్టణంలోని 36 వ వార్డు మహిళలతో మాట ముచ్చట కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తాటిపత్రి విజయలక్ష్మి గారుకాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఇంటికి చేరవేసి చేతి గుర్తుకు ఓటు వేసి స్థానికుడైన జీవన్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు నిజాంబాద్ పార్లమెంటు పరిధిలో జీవన్ అన్న అంటే తెలియని వారుండారని అలాంటి జీవన్ రెడ్డి గారిని మన దురదృష్టంతో జగిత్యాల ప్రజలు దూరం చేసుకున్నారని . మరొక అవకాశం మన జగిత్యాల ప్రజలకు దక్కిందని ఈసారి భారీ మెజారిటీతో జీవన్ రెడ్డి గారిని గెలిపించుకుందామని అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత బస్సు 200 యూనిట్ల విద్యుత్తు 500 కే సిలిండర్ మహిళల కోసమే ప్రత్యేకంగా ప్రవేశపెట్టిందని మహిళలు తలుచుకుంటే సాధించలేని లేదంటూ ఈసారి కచ్చితంగా చేతి గుర్తుపై ఓటేసి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్ అన్న గారిని గెలిపించాలని కోరారు.

## అగ్ని నివారణ చర్యలను చేపడదాం దేశ సంపదను కాపాడుదాం



**ధర్మపురి న్యూస్,** ధర్మపురి పట్టణ కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 -20 వరకు1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్యార్డ్ లో ఒక నౌకాకు అగ్ని ప్రమాదం సంభవించిన విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది కి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా అమరులైన అగ్నిమాపక సిబ్బందికి జోహార్లు అర్పించడం అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశం దీనికి గాను స్థానిక ధర్మపురి పోలీస్ స్టేషన్ లోఎస్ఐ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మరియు ఫైర్ స్టేషన్ సిబ్బంది లక్ష్మీనారాయణ కృపాకర్,రఫీక్, హమ్మద్ ఖాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ కోసం ఉద్యోగాన్ని వదిలేశా..

### పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి సదానంద రెడ్డి ఒక్కసారి గెలిపించాలని ఓటర్లను కోరిన ఆ పార్టీ అధినేత

**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** గత 25 రోజుల నుంచి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలను తిరిగి, అందరి సమస్యలు, అవసరాలు, బాధలు, కష్టాలు, సవాళ్లను తెలుసుకొంటు, ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత, భువనగిరి ఎంపీ అభ్యర్థి సదానంద రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు సుఖంగా, సంతోషంగా ఉండాలనే సదుద్దేశంతో మీ మధ్యలోనే ఉంటున్నతాను పోలీస్ శాఖలో తన పదవిని (అడిషనల్ డీసీపీ) త్యాగం చేసినట్లు తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వ ఉద్యోగాన్నే వదిలేసి, ప్రజల కోసమే తన జీవితం అన్నారు. ప్రజలందరూ నా కుటుంబ సభ్యులుగా భావించి, ప్రజల క్షేమం, సంక్షేమం, శ్రేయస్సు కోసం పీపుల్ ప్రొటెక్షన్ పార్టీని స్థాపించి, ఇప్పుడు మీ ముందుకు




భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ తరపున మీ ముందుకు వస్తున్నాని తెలిపారు. ఓటరు దేవుళ్ళందరూ కలిసికట్టుగా ఆదరించి, అభిమానించి తప్పనిసరిగా గెలిపించాలని కోరారు. విద్య, వైద్యం, న్యాయాలను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచటమే తన ధ్యేయమన్నారు. ఈ మూడు రంగాలను ప్రజల సంపదగా మారుస్తానని చెప్పారు. భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులను కోరారు. మీరందరూ ఇప్పటివరకు ఎన్నో రాజకీయ పార్టీలను చూశారని, ఎందరికో అవకాశాలు ఇచ్చారని, ఈ ఒక్కసారి పీపుల్ ప్రొటెక్షన్ పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని పిలుపునిచ్చారు. నన్ను గెలిపిస్తే తప్పనిసరిగా ప్రజలు గెలిచినట్లుగానే భావించాలని తెలిపారు. మీ పరిపాలన మీ చేతుల్లోనే ఉందని, అందుకే ఆలోచించి ఓటు వేయాలని ఓటర్లను కోరారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తను ఆదుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## గాయపడిన వ్యక్తికి కాంగ్రెస్ నేతల ఆర్థిక సాయం

**ధర్మపురి : ప్రతినిధి :**
గత వారం రోజుల క్రితం నేరేళ్ల మాజీ ఎంపీటీసీ ఇంద్రాల మల్లేశం కుటుంబ సమేతంగా నిర్మల్ జిల్లాకు కు ద్విచక్ర వాహనం పై వెళుతుండగా కారు ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వైద్య చికిత్స నిమిత్తం ఇరవై వేల రూపాయలు నేరెళ్ల గోవిందుపల్లె కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కమిటీ నుండి ఇరవై వేల రూపాయలు గ్రామ శాఖ అధ్యక్షుడు కసారపు బలగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి న్యాయవాది జాజాల రమేష్ కాంగ్రెస్ నేతలు జంజూరు అశోక్ పాదం శెంకర్ తొట్ల రాజన్న మాడిశెట్టి లక్ష్మణ్ జంగిలి తిరుపతి జంగిలి మహేష్ దంపేట నగేష్ బైరి గణేష్ పురంశెట్టి మల్లేశం ఆకుల పోశయ్య రాజరపు రాజేషం రాజారపు సత్యనారాయణ కోల రాయమల్లు పులి హన్మంతు అందరు కలసి ఇంకా ఆదనంగా పదివేల రూపాయలు కలిపి నిర్మల్ జిల్లాలో ఉన్న ఇంద్రాల మల్లేష్ కుటుంబ సభ్యులను శనివారం రోజున కలిసి పరామర్శించి యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం నాయకులు అందజేశారు



## శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని

# దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల

**ధర్మపురి న్యూస్,** ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్, పలు చౌరస్తాల్లో పెద్దపల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించి వాణిజ్య వ్యాపారస్తులను, ప్రజలను కలిసి కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేసినా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఈ ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆటో యూనియన్ సభ్యులు, మరియు, రైతులు వరి ధాన్యం కొనుగోలు సమస్యను కొప్పుల ఈశ్వర్ కు వివరించారు.
ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పాలనతో దాదాపు 40 మంది ఆటో డ్రైవర్లు, 200 మంది రైతులు పంట ఎండిపోయి చనిపోతే ప్రభుత్వం లో ఉన్న మంత్రులు, ఎక్కడ చనిపోయారు, వివరాలు అడుగుతున్నారు. రైతుల పొలాలు, ఎండి పోవడం వాళ్ళకి కనిపించడం లేదా అబద్దాల హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలతో గద్దె నెక్కరో ఆ హామీలను అమలు చేయక, ప్రజలను విస్మరించారు అని ఆయన అన్నారు.





## మేడ్చల్ నియోజకవర్గంలో

# బీఆర్ఎస్ ఖాళీ





### వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరిన ప్రజాప్రతినిధులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మేడ్చల్, క్విక్ టుడే :** ఈరోజు మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ కార్పోరెషన్లు, మండలాల నుండి భారీ ఎత్తున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వీరికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించారు. మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, సాల్లూరి నాగ జ్యోతి నర్సింగ్ రావు, సైడ్ జాంగిర్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి కోతాది శ్రీను, కార్పోరేటర్లు కోతాది శ్రీకాంత్, మెట్టు ఆశ కుమారి, కో ఆప్షన్ ఎండి నూరుద్దీన్ ఫారుక్, కో ఆప్షన్ గండి నరసింహ, నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, బండారి రమాదేవి మాజీ జడ్పీటీసీ, కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నం రాజు సుమిత్ర సురేష్, రావు, మాజీ ఎంపీటీసీ నవనీత, కోఆప్షన్ ఆడం షఫీ, మదేన్ రెడ్డి భూపాల్ రెడ్డి పీఏసీఎస్ డైరెక్టర్, తూముకుంట మున్సిపాలిటీ కౌన్సిలర్ రజిని వేణుగోపాల్ రెడ్డి, కో ఆప్షన్ సైడ్ బేగం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు కిరణ్ గుప్తా, వెంకట్ చారి, సంతోష్, బాలరాజు, కిషోర్ రెడ్డి సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఇండియన్ గేమర్‌లతో

బదులుగా అటగాళ్ల మధ్య రెండు రకాలా తేడాలుంటాయని చెప్పారు. ఆదాయాన్ని సంపాదించుకోవడం కోసం ఆడే వారు అనేక టెన్షన్లకు, ఇబ్బందులను ఎదుర్కోవల్సి ఉంటుంది. అలాగే వ్యసనంగా మార్చుకోకుండా కేవలం సరదాగు ఆడటం వల్ల ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తవని చెప్పారు గేమర్లు. ఈ సమావేశంలో, పీఎం మోదీ వీఆర్, పీసీ, కన్సోల్, మొబైల్ గేమింగ్ వంటి వివిధ రకాల ఆటలను ఆడినట్లు తెలిస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తరఫున ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఎలాంటి నియమాలను రూపొందించిందో మోదీ తెలిపారు. ఇంతేకాకుండా ఇ-స్పోర్ట్స్‌ను పర్యవేక్షించడంలో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు ఎలాంటి బాధ్యతలు అప్పగించిందో కూడా ఈ చిట్ చాట్‌లో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

## కేటీఆర్, కేసీఆర్ లకు ఇంకా

త్యాగాల మీద నీకు పదవులు వచ్చాయని, కేటీఆర్, కేసిఆర్ కు ఇంకా బుద్ధి రావడం లేదన్నారు మంత్రి సీతక్క. కేటీఆర్ నీకన్న సుగుణ ఎంతో గొప్ప అని, నోరు జారకు కేటీఆర్ డబ్బు లేనోళ్ళు అనామకులా? అని ఆమె అన్నారు. నీలాగా దోచుకున్న డబ్బు మా దగ్గర లేదని, మీ లెక్క ఫోన్ ట్యాపింగ్ లు చేయాలే అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ అనుభవం లేనోళ్లు రాజకీయం లో రాకూడదా??ఇంత అహంకారమా మీకు?? ప్రాణ త్యాగాలు చేసే పార్టి కాంగ్రెస్ పార్టీ. వాళ్ళేమో ఉన్నోళ్ల పక్షాన ఉన్నారు ..పేదల పక్షాన రాహుల్ గాంధీ ఉన్నారు. 10ఏళ్లుగా బిజెపి ఎం ఇచ్చింది? గుడి గురించి చర్చ చేసే బిజెపి బదులకు ఏం ఇచ్చింది.వందల ఏండ్ల నుండి మతాలు ఉన్నాయి కానీ మతతత్వం లేదన్నారు మంత్రి సీతక్క.

## బిఆర్‌ఎస్‌కు ఓటేస్తే

కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.

## ఇడి కేసులపై

హైకోర్టు తీర్పు చెప్పింది. తగినన్ని సాక్ష్యాధారాలు ఈడీ వద్ద ఉన్నాయని తెలిపింది. అరెస్టు చేసిన సమయంపై దర్యాప్తు సంస్థను నిందించడం సరికా దని స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ రూపకల్పనలోనూ, ఇతర వ్యక్తులతో కుట్ర ఆరోపణల విషయంలోనూ కేజ్రీవాల్ ప్రమేయం ఉన్నట్టు కోర్టుకు అందజేసిన రికార్డులు స్పష్టంగా చెబుతున్నాయని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఇచ్చిన 103 పేజీల జడ్జిమెంట్ స్పష్టం చేసింది.

## స్టాలిన్ కోసం స్పెషల్ స్వీట్

రాహుల్ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సభ తరువాత గత రాత్రి సింగనల్లూరు లోని ఓ మిఠాయి దుకాణానికి రాహుల్ వెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. అందులో కాంగ్రెస్ నేత రోడ్డు మధ్య లోని డివైడర్‌ను దాటి దుకాణానికి వెళ్లారు. రాహుల్‌ను చూసి షాపు సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు. ఏం కావాలి సర్? అని అడగ్గా?. మా బ్రదర్ స్టాలిన్ కోసం మైసూర్ పాక్ కొనాలి అని చెప్పడం వీడియోలో ఉంది. ఈ సందర్భంగా షాప్ లోని మిఠాయిలను రాహుల్ రుచి చూశారు. అనంతరం ఆ స్వీట్లను తీసుకుని స్టాలిన్ ఇంటికి వెళ్లి సీఎంకు అందించారు. ఈ వీడియోకు స్టాలిన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. నా సోదరుడు రాహుల్ గాంధీ స్వీట్ కానుకతో నా హృదయం నిండిపోయింది. జూన్ 4న ఇండియా కూటమి కూడా తప్పకుండా ఇలాంటి తీపి విజయాన్నే అందుకుంటుందని ధీమా వ్యక్త చేశారు

## ప్రణాళికా బద్ధంగా

కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో అధికారులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

## గతంకన్న ఈసారి కాంగ్రెస్‌కి

బీజేపీ వ్యూహమని, దీనికి ప్రతిపక్షాలను "హిందూ వ్యతిరేకులు"గా చిత్రీకరిస్తు న్నారని ఆరోపించారు. పశ్చిమ బెంగా ల్‌లో మమతా బెనర్జీ కీలకమని అభివర్ణి ంచారు. "నేను అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడటలేను, తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందనే నమ్మకంగా ఉంది. కేరళలో రెండు పక్షాలు(యూడీఎఫ్, ఎల్డీఎఫ్)లు 20 సీట్లను గెలుచుకుంటాయి.

## నేడు బిజెపి

సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీ లను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పంచ న్యాయాలు, 25 గ్యారంటీలను అందులో ప్రకటించింది. ఇక దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రిలీజ్ కానున్నాయి.

# ఏ వన్ కాంట్రాక్టర్ స్వర్గీయ అహ్మద్ హుస్సేన్ ఆత్మకు శాంతి చేకూరాలి

**మాజీ మున్సిపల్ చైర్మ న్ సద్దాం హుస్సేన్ ఆరో గ్యం కుదుట పడాలి**

**మత పెద్దలు,నాయకు లతో కలిసి ఇర్ఫాన్ నగర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు కోనేరు కోనప్ప**




**కొమరం భీమ్ :ఏప్రిల్ 13,**

ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలంలోని ఇర్ఫాన్ నగర్ హాజీ రెహమతుల్లాహి దర్గాలో మతపెద్దలు,నాయ కులతో కలసి మాజీ మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సే న్ ఆరోగ్యం కుదుటపడాల ని, వారు తొందరగా కోలుకోని తిరిగి ఆయురారోరోగ్యంతో ఇంటికిరావాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనంతరం మాట్లాడుతూ! ఏవన్ కాంట్రాక్టర్ స్వర్గీయ అహ్మద్ హుస్సేన్ ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబం సుఖ సంతోషాలతో ఆయురాగ్యాలతో సంతోషంగా ఉండా లని మత పెద్దలు, నాయకులతో కలిసి వేడుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు కోనప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, కౌన్సిలర్లు వలి, నిజాముద్దీన్, బాబా జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, మండల్ కోఆప్షన్ సభ్యులు బాబా,వసీం,వ నమల రాము,వివి ప్రసాద్, నజీర్ బాయ్,అభి,భాగ్రత్ ఖాన్, నజీర్,ఫారుక్. ఈ కార్యక్రమంలో మత పెద్దలు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డా. బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు తరలి రండి

**పెంచికల్ పెట్ మండలం పాత్రికేయమిత్రులకు, ప్రజలకు డాక్టర్ లహన్ రాజ్ పిలుపు..**



**పెంచికల్ పేట్ :ఏప్రిల్ 13,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలలో 14ఏప్రిల్ 2024. 11.గం!%శ్రీ%కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెంచికల్ పెట్ న్యూబుద్ధ విహార్ ఆవరణలో ప్రెస్ మీట్ కలదు. అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడును. అదేవిధంగా మన పెంచికల్పేటలో జరుపబడు జయంతి ఉత్సవ కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థులు,యువతి యువకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, కులసంఘ, స్వచ్ఛంద సేవ నాయకులు, కులమత బేగం లేకుండా అందరూమహానుభావునికి పూలు, లపూలమాలలు సమర్పించాలని ,హాజరు కాగలరనిడాక్టర్ లహన్ రాజ్ కోరారు..

# విద్యార్థులు స్నేహ పూర్వకంగా ఒకరికొకరు పోటీపడి చదువుకోవాలి

**అమ్మ శ్రీకాంత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 13,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో శనివారం అమ్మ శ్రీకాంత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోలి ఆసిఫాబాద్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో, 9వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ అనిత మాట్లాడుతూ విద్యార్థులు అందరూ స్నేహ పూర్వకంగా వుండాలని జూనియర్ మరియు సీనియర్ అనే వ్యత్యాసం లేకుండా ఒకరి కొకరు పోటీ పడి బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. అనంతరం అమ్మ శ్రీకాంత్ చారిటబుల్ ట్రస్టుకి కృతజ్ఞ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.భద్రకాళి, ఇంఛార్జి వైస్ ప్రిన్సిపాల్ వసంత కుమారి, డిప్యూటీ వార్డెన్ సరిత పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీరా వెంకట్



**హన్మకొండ: ఏప్రిల్ 13,**
:లంబాడి హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీరా వెంకట్ రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
బుధవారం హన్మకొండ గిరిజన భవన్ లో జరిగిన రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో 33 జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జిలకర శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. అనంతరం రాష్ట్ర కమిటీనీ ప్రతిపాదించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పడమటితండ గ్రామానికిచెందిన వెంకట్ నాయక్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక అవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గతంలో విద్యార్థి దశలో 2003 నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో విద్య రంగ సమస్యలపై, యువకుల నిరుద్యోగుల సమస్యలపై రాజలేని పోరాటాలు నిర్వహించి, గత పాలకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడకుండా నిరంతరం తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రజా సమస్యలపై కొట్లాడారు. తన మీద నమ్మకంతో లంబాడి హక్కుల పోరాట సంఘం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల సమస్యలపై గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ముందుండి లంబాడీల కోసం నిరంతరం పోరాటం చేస్తానని వెంకట్ నాయక్ తెలిపారు.

# హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావాలి,మల్సూర్ షావలిజాతరను విజయవంతం చేయండి



**గార్ల: ఏప్రిల్ 13,**
మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం మర్రిగూడెం గ్రామంలో గల "దర్గా షరీఫ్ శ్రీ బాలాజీ, శ్రీ దుర్గా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఈనెల 18వ తారీకు గురువారం శ్రీ బాలాజీ,భావుసింగ్ బాబా, రామ్ సింగ్ బాబా పూజలు భోగ్ బండారో కార్యక్రమం జరుగుతాయి. అలాగే 19వ తారీకు శుక్రవారం నాడు హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి మల్సూర్ షావలీల జాతర ప్రారంభమవుతాయని దేవస్థాన వ్యవస్థాపకుడు మరియు పూజారి భూక్య కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని యొక్క ఆశీస్సులు పొందాలని అలాగే ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# తిరుమల తోమాల సేవ

**తిరుపతి : ఏప్రిల్ 13,**
తోమాల సేవ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే పూజా కార్యక్రమం. శ్రీనివాసునికి జరిపే తిరుమంజన కార్యక్రమం, ప్రబంధ పారాయణం, పుష్పాలంకరణ, పూజాది కార్యక్రమాలు తోమాల సేవలో భాగము.

**తోమాల** – అనే పదం 'తొడుత్తమాలై' అనే తమిళ పదానికి సంక్షిప్త రూపం. అంటే 'పూవుల మాల' అని అర్థం. మూలవిరాట్టునకు అలంకరించిన బంగారు కవచాలకు, భోగ శ్రీనివాసునకు అభిషేకం మంత్రోచ్చారణల మధ్య జరుగుతుంది. తరువాత స్వామిని రకరకాల పూల దండలతో అలంకృతుని గావిస్తారు. అందుకే ఈ సేవకు తోమాల సేవ అని పేరు వచ్చింది.

**మంత్రాసనం :** ఇందులో స్వామికి అర్ఘ్య, పాద్య, ఆచమనాదులకు జలాన్ని సమర్పిస్తారు.స్నానాసనం ధ్రువబేరానికి ప్రతిదినం అభిషేకం సాధ్యం కాదు కనుక ఈ కార్యం కౌతుకబేరానికి చేయబడుతున్నది. ధ్రువమూర్తి పవిత్రపాదాల మీది బంగారు తొడుగును వేరుచేసి అభిషేకం చేయడం జరుగుతుంది. భోగ శ్రీనివాసుడు లేదా కౌతుక బేరాన్ని దాని జీవస్థానంనుండి వేరుచేసి, స్నపన పీఠం మీదకు చేరుస్తారు. దుస్తులను ధరింపజేసి, శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల మధ్య అభిషేక కార్యక్రమం జరుగుతుంది. నూనె



పూయబడుతుంది. తరువాత చింతపండు ముద్దను పట్టించి అది శుభ్రంగా తొలగిపోయేట్లు నీరు పోస్తారు. ఆవుపాలు, పసుపుతో కూడా అభిషేకం జరుపుతారు. అభిషేకం జరిగిన ప్రతిసారి శుద్ధోదక స్నానం జరుపుతారు. కడపట గంధోదక స్నానం, మరల శుద్ధోదక స్నానంతో అభిషేక కార్యక్రమం పూర్తవుతుంది. తరువాత కౌతుకబేరాన్ని పొడి వస్త్రంతో తుడిచి పుష్పాంజలి కావించి, ఆ విగ్రహ జీవస్థానానికి తరలిస్తారు. ధ్రువబేరానికి ప్రోక్షణ గావించిన అనంతరం కౌతుక బేరంతో వీరి మధ్య బంగారు కొక్కెమును తగిలించి సంబంధాన్ని పునరుద్ధరిస్తారు. పూర్తి కార్యక్రమం అంతా అయ్యేవరకు సంబంధించిన మంత్ర పఠనం జరుగుతుంది.

**పుష్పన్యాసం**
తూర్పు దిశలోని పురుష దేవతతో ప్రారంభించి మొదటి, రెండవ, మూడవ ఆవరణలో దేవతలను పుష్పాలతో పూజ చేయడం జరుగుతుంది. అనంతరం మార్కండేయ, బ్రహ్మ, శివులకు పుష్పపూజ చేస్తారు. తరువాత ద్వార దేవతలకు, ద్వార పాలకులకు, విమాన పాలకులకు మొదలైన వారికి పూజ జరుగుతుంది. గర్భగృహం గడపను శుభ్రంగా నీటితో కడిగిన తర్వాత అర్చన కార్యక్రమం జరుగుతుంది.

అలంకారాసనంఇందులో ఆసనం, వస్త్రం, భుషణం, ఉత్తరీయం సమర్పించబడును. తిలక ధారణగా స్వామికి కర్పూరంతో నుదుట ఊర్ధ్వపుండ్రాన్ని దిద్దడం జరుగుతుంది. తరువాత యజ్ఞోపవీత ధారణ జరుతుతుంది.

# కాంగ్రెస్ తోనే మహిళల అభ్యున్నతి

**మహబూబ్ నగర్ : ఏప్రిల్ 13,**

తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమై పదేండ్లయినా.. బీఆర్ఎస్ పాలనలో మహిళల అభ్యున్నతికి, అభివృద్ధికి, సంక్షేమానికి తీసుకున్న చర్యలు పెద్దగా ఏమీలేవు . కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే.. మహిళల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలు, మహిళా సంఘాలకు%ష్ట్ర% అందిస్తున్న ప్రోత్సాహం పట్ల మేమంతా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నాం. ఈ సంతోష సమయాన.. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన మహిళా సంఘాల ప్రతినిధులుగా మేము తీసుకున్న నిర్ణయాలని.. మీతో పంచుకోవడం ద్వారా.. సబ్బండ వర్గాలకు తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.



గత దశాబ్ద కాలంగా బీఆర్ఎస్ పాలనలో.. మా మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో.. అణచివేతకు గురయ్యాం. ఇప్పుడు.. మహిళల అభివృద్ధికి, అభ్యున్నతికి పాటు పడే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు నిజమైన విలువ తిరిగొచ్చిందనేది వాస్తవం. ముఖ్యంగా.. ఈ 4 నెలల పాలనా కాలంలోనే.. ఎన్నెన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించింది మన ప్రజా ప్రభుత్వం.%ష్ట్ర% వంటింట్లో గుదిబండగా మారిన గ్యాస్ సిలిండర్‌ను.. రూ.500కే అందిస్తున్నారు. ప్రతి మహిళా సంఘం సభ్యురాలిని లక్షాధికారిని చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వారికి.. ఉచిత కరెంటు పథకాన్ని అమలు చేస్తున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.400 కనీస వేతనాన్ని వర్తింపజేస్తామనే హామీ ఇచ్చారు. ఇలా.. ప్రత్యక్షంగా, పరోక్షంగా.. మహిళల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంతన్నకు.. మనస్ఫూర్తిగా అండగా నిలబడాలనే ఏకైక ఉద్దేశంతో మేమున్నామని తెలియజేస్తున్నాం.

ముఖ్యంగా.. మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి మా అందరికీ.. ఆత్మీయుడిగా ఉన్నారు వంశన్న. ఉన్నత వైద్య వృత్తిని వదులుకొని.. ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం.. ముఖ్యంగా మహిళల అభివృద్ధి కోసం.. ప్రజా సేవ చేయాలనే సదుద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చారు. గతంలో.. ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు.. మహబూబ్‌నగర్ జిల్లా మహిళా లోకానికి సుపరిచితమే. ప్రజా సేవకోసం, నిస్వార్థంగా.. తన జీవితాన్ని అంకితం చేసి.. సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ.. కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేస్తూ.. పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్న నిస్వార్థ నాయకుడు వంశన్న. సబ్బండ వర్గాల ఆదరాభిమానాలు సంపాదించిన ఆయనకు.. మా మహిళల మద్దతు కూడా పూర్తిగా ఉంటుందని తెలియజేసేందుకు ఎంతో సంతోషిస్తున్నాం. కాంగ్రెస్ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంశన్నను.. మా మహిళా లోకమంతా ఏకమై.. గెలిపించుకుంటామని తెలియజేస్తున్నాం. దేశంలోనే ఎక్కడా లేని విధంగా.. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న మా రేవంతన్న ప్రభుత్వ రుణాన్ని.. వంశన్న గెలిపించి తీర్చుకుంటామని సగర్వంగా తెలియజేస్తున్నాం.

# సేవలలో మేటి..అజాత శత్రువు గా ఖ్యాతి గాంచిన సమాజ సేవకుడు మోయిద కృష్ణా రావు

**మన్యం పార్వతీపురం జిల్లా,సాలూరు,ఏప్రిల్ 13,**

సేవలలో ఆయనకు ఆయనే సాటి...సాలూరు కోసం ఏదో చెయ్యాలనే తపన తో ఎన్నో అవకాశాలు వచ్చినా త్యజించి సాలూరు లో సేవా కార్యక్రమాలు ఎన్నో నిర్వహించినా....అన్ని దాదాపు గా గుప్త దానాలు...కుడి చేత్తో ఇచ్చింది ఎడుమ చేతికి కూడా తెలియకూడదు అనే మంచి మనిషి...ఎందరికో విద్యా దానం ఉషోదయ సంస్థలు ద్వారా ఎంతో మందికి ఉన్నత విద్యను తన జీవిత భాగస్వామి అయిన మోయిద వైదేహి సహాయ సహకరాలతో అందిస్తూ,పేదలకు,సమాజానికి తనకు వచ్చే జీతం నుండి 10 శాతం ఖర్చు పెడుతున్నారు. కొవిడ్ సమయం లో అతని సేవా కార్యక్రమాలు న భూతో న భవిష్యతి అనడం అతిశయోక్తి కాదేమో...అనారోగ్యం తో ఉన్న వారికి వైద్యం....ఆకలి అనేవాడికి అన్నం ఒకటి కాదు ఎన్నో సేవలు,దైవ భక్తి ఎక్కువ ఏ ఉత్సవం పండగ అయినా కృష్ణ మాస్టారు లేనిదే సందడి లేదు అని పరిసర ప్రాంతాల ప్రజల తల్లో నాలుక గా మెలిగే గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం.సేవా సొసైటీ ద్వారా భవిష్యత్ లో నిరుద్యోగులకు ఉపాధి అందించే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ఏప్రిల్ 12 న మాస్టారు జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం... .పాంచాలి గ్రామాన్ని దత్తత తీసుకుని అదే గ్రామం లో ఎలిమెంటరీ స్కూల్ 2001 ఎస్జీటీ గా పని చేసి 2009లో హై స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోట్ అయి మరల జెడ్పీ హైస్కూల్ పాంచాలి లో 2017వరకు పనిచేసి2017ఆగస్ట నుండిమామిడి పల్లి లో 2023వరకు పనిచేసి తిరిగి 2014 జూన్ లో తన దత్త గ్రామానికి కి తిరిగి వచ్చి సేవలందిస్తున్నరు ఆ గ్రామం లో పనిచేస్తుండగా 2012లో ఉత్తమ జిల్లా ఉపాధ్యాయులు గా జిల్లా అధికారులు గుర్తించారు.




# ఖమ్మం జిల్లా ప్రజలంతా బాగుండాలని భగవంతుడిని కోరుకున్నా...నామ

## ఖానాపురం స్వయంభూ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**ఖమ్మం : ఏప్రిల్ 13,**

ఏ కార్యక్రమం మొదలు పెట్టినా దేవుడి పూజలతో ఆరంభిస్తాం. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలి, యుపీహెచ్ కాలనీలో కొలువైన స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వరస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేర వచ్చి పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది అని ఖమ్మం సిట్టింగ్ ఎంపీ, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖానాపురం స్వయంభూ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నామ ప్రత్యేక పూజలు చేశారు. భగవంతుడి ఆశీస్సులుంటే మనం అన్ని రంగాల్లోనూ ముందుకు పోవచ్చునని నామ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలంతా బాగుండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని ఆయన చెప్పారు. భగవంతుడితోపాటు ఖమ్మం జిల్లా ప్రజలు, అక్కా, చెల్లెళ్లు, అన్నదమ్ముల ఆశీస్సులు నాకుండాలని నామ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతాంగం, అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర



మేయర్ నీరజ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, ఆలయ పాలకవర్గ ఛైర్మన్ బొల్లి కొమరయ్య, సహా తదితరులు ఉన్నారు.

# ఓటరుగా నమోదుకు ఇంకా మిగిలింది చివరి 2 రోజులే



త్వరగా స్పందించండి.. ఓటరుగా నమోదు చేయండి

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇప్పుడు దరఖాస్తు చేసుకొని ఓటు హక్కు పొందిన వారు కూడా ఈ ఎన్నికల్లో ఓటు వేయవచ్చు.అయితే.. కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 15తో ముగియనుంది.

2006 మార్చి 31లోపు పుట్టిన వారు ఓటు హక్కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఇప్పటికే 18ఏళ్లు నిండినా ఓటు హక్కు లేని వారు కూడా అప్లై చేసుకోవచ్చు.

మీ ఫోన్లోనూ కూడా
voters.eci.gov.in సైట్
లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రజాస్వామ్యం రక్షణ, అవినీతి వ్యతిరేక ప్రభుత్వాల కోసం యువతరం కదిలి తక్షణమే ఓటు నమోదు చేసుకోండి.

# ద్విచక్ర వాహనాల చోరికి పాల్పడుతున్న మైనర్ దొంగ అరెస్ట్



**వరంగల్** : ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న మైనర్ దొంగను సిసిఎస్ మరియు మట్టేవాడ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్ చేసారు. దొంగ నుండి పోలీసులు మూడు లక్షల రూపాయల విలువ గల నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు.ఈ అరెస్ట్ కు సంబందించి వరంగల్ ఏసీపీ నాందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ హనుమకొండ నగరానికి చెందిన మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించుకునే లక్ష్యంతో ద్విచక్ర వాహన చోరీలకు సిద్ధపడ్డాడు. తాళం వేసి పార్కింగ్ లో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. ఇందులో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చోరీలు, మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చోరీకి పాల్పడ్డాడు. ఈ ఈ వాహన చోరీల పేపర్ మతమైన పోలీసులు తమకు అందుబాటులో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితుడిని గుర్తించారు. ఈరోజు ఉదయం సిసిఎస్ మరియు మట్టెవాడ పోలీసులు పోతన జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నిండితుడుని పోలీసులు తనిఖీ చేసి విచారించగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్లుగా అంగీకరించడంతో పోలీసులు నిందితుడి ఇంటి మరో మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. మైనర్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిస్, మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, సిసిఎస్ ఎస్. ఐ సంపత్, ఐ. డి అసిస్టెంట్ సల్మాన్ పాషా, సిసి ఎస్ హెడ్ కానిస్టేబుళ్ళు మున్నా, వేణుగోపాల్,రవి, కానిస్టేబుళ్లు రాములు, చంద్రశేఖర్ లను ఏసీపీ నందిరామ్ నాయక్ అభినందించారు.

# అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తుల పైన కేసు నమోదు

**ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ మండలంలో ఎలాంటి అనుమతి మరియు రిజిస్ట్రేషన్ లేకుండా కొంతమంది ఫైనాన్స్ పేరు మీద అధిక వడ్డీ వ్యాపారం నడుపుతూ అమాయక ప్రజల వద్ద అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు గౌరవ జిల్లా ఎస్పీ గారు కే సురేష్ కుమార్ ఐపిఎస్ ఆదేనుసారం ఈరోజు మండలంలో



ఏకకాలంలో రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్నటువంటి ఫైనాన్స్ కంపెనీల మీద రైడ్ చేయడం జరిగినది ఇట్టి రైడ్ లో ఏలాంటి అనుమతి,రిజిస్ట్రేషన్ లేకుండా అధిక వడ్డీ కొరకై వ్యాపారం చేస్తూ ఉన్న ఇద్దరు వ్యక్తుల దగ్గర (61 ) ప్రామిసరీ నోట్లు( 32 )వివిధ బ్యాంకుల బ్లాంక్ చెక్కులు, (22) అప్పు ఒప్పంద బాండ్ పేపర్లు సీజ్ చేయడం జరిగినది. ఇద్దరు వ్యక్తుల పేర్లు 1) తపాసే శ్రీనివాస్ నివాసము దస్నాపూర్ రెండవ వ్యక్తి పేరు 2) తనుకు దత్తాత్రి నివాసము బ్రాహ్మణవాడ, తనకు దత్తాత్రి వద్ద వడ్డీ వ్యాపారం కొరకు దాచిన నగదు 14లక్షల 79 వేల 70 రూపాయలను కూడా సీజ్ చేయడం జరిగినది, పై ఇద్దరు వ్యక్తుల మీద , అధిక వడ్డీతో వ్యాపారం చేస్తూ ప్రజలను మోసగించినందున వారి పైన 420 ఐపిసి మరియు తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగినది, కావున ఎవరు కూడా అనుమతి లేకుండా ఫైనాన్స్ కంపెనీలను నడపకూడదని ఈ సందర్భంగా పోలీస్ వారు నుండి హెచ్చరించడం జరిగినది

# జాతీయ అగ్నిమాపక దినోత్సవం

**/తార్నాక:** నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14-20 నిర్వహించడం జరుగుతుంది, అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను, విజయాలను, ధైర్యసాహసాలను గుర్తించడం మరియు అగ్నిమాపక శాఖ ద్వారా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించి, తద్వారా అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించడం జాతీయ అగ్నిమాపక దినోత్సవం (నేషనల్ ఫైర్ సర్వీస్ డే) ముఖ్య ఉద్దేశ్యం. ఫైర్ సర్వీస్ వీక్ లో భాగంగా ప్రమాదము సంభవించకుండా మరియు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్స్ మరియు కరపత్రలను ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గారు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి అన్ని విద్యాసంస్థలను మరియు విద్యార్థులను భాగస్వాములు చేసి అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రచారం నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది యొక్క సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీ మధుసూదన్ రావు , ఏ డి ఎఫ్ ఓ శ్రీ సురేష్ రెడ్డి, శ్రీ ధనుంజయ రెడ్డి, ఎస్ ఎఫ్ ఓ %ఖ%. రామకృష్ణ రెడ్డి మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



**కార్యక్రమాలు:** ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు వారం రోజులపాటు (ఎఫ్ఎస్డబ్ల్యు- ఫైర్ సర్వీస్ వర్క్) వివిధ కార్యక్రమాలు రూపొందిస్తారు. ప్రజలలో అగ్ని భద్రత అవగాహనను ప్రచారం చేసే ఉద్దేశ్యంతో నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ (ఎన్ ఎస్ సి- ఫైర్ సేఫ్టీ కౌన్సిల్) 1999 నుండి ఎస్ ఎస్ డబ్ల్యు ప్రచారాన్ని ప్రోత్సహిస్తోంది. డ్యూటీలో ఉండగా ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి దేశంలోని అగ్నిమాపక కేంద్రాల వద్ద నివాళి అర్పించి, గౌరవ సూచకంగా అగ్నిమాపక సిబ్బంది రెండు నిమిషాలపాటు మౌనాన్ని పాటిస్తారు. బస్టాండ్, రైల్వేస్టేషన్, పార్కు, పాఠశాలలు, సినిమా థియేటర్లు, ఫంక్షన్ హాల్స్, ఆస్పత్రులు, గ్యాస్ గోడౌన్, పరిశ్రమలలో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ
## కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి సీపీఐ సంపూర్ణ మద్దతు: వి.ఎస్ బోస్, సీపీఐ

పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం తథ్యమని, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అబద్ధాలు చెప్పడంలో సిద్ధహస్తుడని విమర్శించారు. దేశంలో విచ్చిన్న రాజకీయాలు చేస్తున్న మోడీ ని రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు. మోడీ ఇటీవల ఎన్నికల ప్రచారంలో మూడో సారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారని, ఇది అహంకార పూర్తి వ్యాఖ్యలని వారు ధ్వజమెత్తారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ లు కూడా రాజ్యాంగలేనని అంటూనే ఖురాన్ లో మాత్రం కొన్ని నియమాలను, నిబంధలను దేశ ప్రధాని మార్చడానికి కుయక్తులు పన్నుతున్నారని, ప్రజల మధ్య చీలికలు తెచ్చే నీచ రాజకీయాల లో భాగమేనని, ఈ చర్యలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించడమేనని వారు ఆరోపించారు. అదే విధంగా ప్రజాస్వామ్యం లో ఉన్న పౌర హక్కులను, రాజ్యాంగ సూత్రాలను, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీయాలనే పోకడలు అనుసరించడం సిగ్గు చేటు అన్నారు. బీజేపీ పాలనలోనే మల్కాజిగిరి నియోజకవర్గంలో హెచ్ సీఎల్, హెచ్ ఎంటీ బేరింగ్స్ ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేయబడ్డాయని, ఈ పరిశ్రమల మూసివేత కారణంగా 15వేల మంది కార్మికులు ప్రత్యక్షంగా, 30వేల మంది పరోక్షంగా నష్టపోయారని, దీనికి బీజేపీ విధానాలే కారణమని ఆరోపించారు. గతంలో హెచ్ సీఎల్ బాధ్యత తీసుకుంటామని ఆర్డినెన్స్ అనే ఫ్యాక్టరీ ముందుకొచ్చినా మోడీ అంగీకరించలేదని, రాష్ట్రానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ను రద్దు చేసిన వ్యక్తి మోడీ అని ధ్వజమెత్తారు. అదేవిధంగా మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గతంలో బీఆర్ఎస్ లో మంత్రిగా ఉన్నపుడు దళితుల భూములను కబ్జా చేశాడనే ప్రధాన ఆరోపణలతో ఆయనను పూర్వ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేస్తే, ఆస్తులను కాపాడుకోవడం కోసం రాజేందర్ బీజేపీలో చేరారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. మరి అటువంటి దళితుల భూములను కబ్జా చేసిన వ్యక్తికి ఏ విధంగా పార్లమెంట్ అభ్యర్థి గా అవకాశం ఇచ్చారో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ ఈటెల రాజేందర్ భూకబ్జా చేయలేదంటే, నిరాధార ఆరోపణలతో రాజేందర్ ను భర్తరఫ్ చేసిన కేసీఆర్ ను ఎందుకు జైల్లో పెట్టలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.




బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మొన్నటి వరకు కాంగ్రెస్ లో ఉన్నారని, ఇప్పుడు బీఆర్ఎస్ లో చేరి సీటు పొందారే తప్ప ప్రజాదరణ లేని అభ్యర్థి అని వారు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల అవినీతి, ఫోన్ ట్యాపింగ్ కేసులు, లిక్కర్ మాఫియా వంటి తప్పిదాల వలన అభ్యర్థులు లేకనే ఎటూ తేల్చుకోలేక ఇతర పార్టీల వ్యక్తులకు సీట్లు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీ కు ఓటు వేసినట్లేనని ప్రజలు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు. అందుకే ఇప్పటికే ప్రజాధారణ కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటర్లు ఆదరించాలని, ప్రజా సమస్యలపై గళం వినిపించే సునీతను పెద్దల సభకు పంపాల్సిన బాధ్యత మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లదేనని వారు ఉద్ఘాటించారు. అందుకే సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి నాయకత్వం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నామని, త్వరలోనే సీపీఐ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అభ్యర్థి ని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహా రావు, ఎం. నర్సింహా, భిక్షపతి, నర్సింగ్ రావు, మిరియాల సాయిలు, కృపాకర్, జాన్, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్




**మల్కాజ్గిరి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ శాఖ ద్వారా ఫైర్ సర్వీసెస్ వీక్ కార్యక్రమం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీల మధ్య నిర్వహించబడుతుంది. ఈ నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ అవగాహన చర్యలలో భాగంగా శనివారం రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఎల్ బి నగర్ లోని క్యాంప్ కార్యాలయ ంలో విపత్తు నిర్వహణా అగ్నిమాపక శాఖ వారి ఫైర్ సర్వీసెస్ వీక్ పోస్టర్లు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ మాట్లాడుతూ.. విపత్తు నిర్వహణ, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జరిగే ఫైర్ సర్వీసెస్ వీక్ లో భాగంగా రాచకొండ పరిధిలో నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు మరియు ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని



పేర్కొన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసిపి కాశీ రెడ్డి, హయత్ నగర్ స్టేషన్ ఫైర్ అధికారి మరియు హయత్ నగర్, ఎల్ బి నగర్ ఫైర్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## బికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెల్ల చొక్కాల పంపిణి

**/వరంగల్ ప్రతినిధి** శనివారం రోజు కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద బికే ఫౌండేషన్ అధ్యక్షులు బొమ్మల అంబేద్కర్ ఆధ్వర్యంలో యువజనులకు వైట్ షర్ట్స్ పంపిణీ.. దళిత రత్న ప్రజారత్న తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు ఉపాసక బొమ్మల కట్టయ్య ఏప్రిల్ 2 నా జయంతి సందర్భంగా ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆరోజు సుమారు 100 మంది విద్యార్థులకు బట్టలు పంపిణీ చేయగా శనివారం రోజు బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు బి కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి వైట్ షర్ట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి భవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం కాంగ్రెస్ నాయకులు నాగపురి సంజయ్ బాబు మహిళా నాయకురాలు తరాల రాజమణి వార్డు పెద్దమనిషి కదారి కుమార్. పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు దళితరత్న బొమ్మల్ల కట్టయ్య ఈ ఒక్క వర్గానికి కులానికో మతానికో సంబంధించిన వ్యక్తి కాదు అన్నగారిన పేద వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల అందరికీ నాయకుడిగా వెలుగుంది నాడు అలాంటి మహానుభావుడి ఆశయాలకు అనుగుణంగా శనివారం రోజు బి కే ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణం అని వచ్చిన అతిధులు తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో కోశాధికారి బొమ్మల రాంప్రసాద్ ఎలుక సిద్ధార్థ భక్తుల రమేష్ బాబు గోకర రమేష్ బాబు మగ్గిడి సుధాకర్ తరాల సారయ్య ఒంటెల సురేష్ గోకారపు రమేష్ తదనంతరం సుమారు 50 మంది యువకులకు వైట్ షర్ట్స్ ప్రధానం చేయడం జరిగింది







## మంత్రి కొండ సురేఖను ఆహ్వానించిన హ్యాండ్ బాల్ గేమ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్



**వరంగల్ ప్రతినిధి** హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 'తెలంగాణ హ్యాండ్ బాల్ టాలెంట్ హంట్' పేరుతో ఏప్రిల్ 24 నుంచి 27 వరకు నిర్వహించనున్న అండర్ 15 బాలుర క్రీడలకు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని నిర్వా హకులు ఆహ్వానించారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ నిర్వాహ కులతో కలిసి ఆవిష్కరించారు హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ సంయుక్తంగా ఈ క్రీడలను నిర్వహించనున్నారు హ్యాండ్ బాల్ గేమ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ కన్వీనర్ కాసర్ల ఇంద్రసేనారెడ్డి నిమ్మల సుధీర్ తదితరులు ఈ సందర్భంగా మంత్రిగారిని కలిసారు

## పేద వృద్ధురాలు అంతక్రియలకు చేయూతనిచ్చిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు



**మల్కాజ్గిరి..** మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన వృద్ధిరాలు లలిత కుటుంబ సభ్యులు. .మల్కాజిగిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని డివి టౌన్ షిప్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న 60 సంవత్సరాల వృద్ధురాలు లలిత శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వృద్ధురాలి లలిత అంతక్రియలకు ఆర్థిక పరిస్థితుల వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయా న్ని మానవసేవే మాధవసేవ ప్రతినిధి కుమ్మరి రాజు దృష్టికి తీసుకురావడంతో, సదరు విషయాన్ని కుమ్మరి రాజు గ్రూప్ సభ్యులకు శనివారం ఉదయం తెలియజేయడంతో, 22 మంది గ్రూప్ సభ్యుల సహకారంతో, మృదురాలు లలిత అంత్యక్రియలకు 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన కుమారుడికి మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, ఉదారి సత్యనారాయణ యాదవ్ లు శనివారం అందజేయడం జరిగింది. అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులందరికీ వృద్ధిరాలు లలిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్కాజిగిరి పార్లమెంటు లీగల్ సెల్ కో- కన్వీనర్ గా రాజు యాదవ్




**,మల్కాజ్గిరి** బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ లీగల్ సెల్ కోబి కన్వీనర్ గా అడ్వకేట్ రాజు యాదవ్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్సీ సీనియర్ న్యాయవాది, బిజెపి నేత రామచంద్ర రావు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు, అడ్వకేట్ ప్రసన్న నాయుడు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

## బిజెపి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తెచ్చిన అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లు సమర్థించుతున్న మందకృష్ణ మాదిగ అంబేద్కర్ వ్యతిరేకి

**తార్నాక:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక అసమానతల పునాదిగా ముఖ్యంగా కుల వివక్షతను ఎదుర్కొంటున్న ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనార్టీల కోసం రిజర్వేషన్లు తెస్తే అందుకు విరుద్ధంగా అగ్రవర్ణ పేదలు దేశంలో కేవలము 5 శాతం ఉండగా ఎలాంటి కమిషన్ వేయకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి కి వ్యతిరేకంగా ఆర్థిక ప్రాతిపదికన కల్పించిన అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లను సమర్థిస్తున్న మందకృష్ణ మాదిగ అంబేద్కర్ వ్యతిరేకి అని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విమర్శించారు శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న బిజెపిని దళిత క్రైస్తవ ఉండి ఎలా సమర్థిస్తావని మందకృష్ణ ప్రశ్నించారు అంతే కాకుండా అగ్రవర్ణాలు బీసీలు చివరికి ఎస్టీలు క్రైస్తవ మతం మారితే రద్దు గాని రిజర్వేషన్లు కేవలం దళితులు మాత్రమే క్రైస్తవులు అయితే రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి ప్రకటించడం భారత రాజ్యాంగం అధికరణ 25 26 ద్వారా బోధిస్తున్న మత స్వేచ్ఛకు విరుద్ధమని భారత రాజ్యాంగాన్ని మార్చాలని బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రజలందరి కి సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం దక్కాలని ఆశిస్తే అందుకు పూర్తి విరుద్ధంగా మనుధర్మాన్ని బహుజనులను శాశ్వతంగా శాశ్వతంగా బానిసలుగా మార్చే సిద్ధాంతా భూమిక కలిగిన బిజెపిని మందకృష్ణ మాదిగ సమర్థించడం అంటే ఆయన అంబేద్కర్ ఆశించిన సమ సమాజ స్థాపనకు వ్యతిరేకి అని వినోద్ కుమార్ విమర్శించారు



# కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి





**శేరిలింగంపల్లి 13,** హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్ ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు ఇంటింటికి ప్రచారంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొనారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ.పటేల్ రమేష్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.జేరిపేటి జైపాల్ గారు,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సోదరి మరియు వారి తనయుడు జి.రాజ్ ఆర్యన్ రెడ్డి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్ మరియు ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

# చేవెళ్ల సభకు తరలి వెళ్లిన కూకట్ పల్లి బిఆర్ఎస్ నేతలు



**కూకట్ పల్లి ఏప్రిల్ 13,** కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం చేవెళ్ల లో తలపెట్టిన సభకు భారీగా తరలి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపు మేరకు కార్పొరేటర్ జూపల్లి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి, కొండూరు యాదగిరి, రాజు రెడ్డి, శోభా రెడ్డి ,టీ. పద్మ, కె.పద్మ తదితరులు భారీగా తరలి వెళ్లారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి పున ప్రతిష్ట పూజలో పాల్గొన్న - అందెల



**మహేశ్వరం నియోజకవర్గం ఏప్రిల్ 13:** మహేశ్వరం నియోజకవర్గంలోని స్థానిక నాదర్గుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ పున ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్. అనంతరం శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ నాదర్గుల్ గ్రామ ప్రజలందరికీ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అలాగే ప్రజలందరిపై స్వామి యొక్క కృపా కటాక్షాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, కార్పొరేటర్లు శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రామోజీ అమీత శ్రీశైలం చారి, మంత్రి మహేష్,రవికాంత్, తోట అరవింద్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ మహిళా మోర్చా కో కన్వీనర్ గా నియమికం



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 13,** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో గల గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కార్యాల యం లో శనివారం భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ మహిళా మోర్చా కో కన్వీనర్ గా నియమితులైన శ్రీమతి కొత్తపల్లి పద్మ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా రూరల్ మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి మెర్రీ సొలేమన్,గచ్చిబౌలి డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలుకూరి మహేశ్వరి,గచ్చిబౌలి డివిజన్ కార్యదర్శి సుజాత,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,శేరిలింగంపల్లి డివిజన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన విస్తృత ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి 13,**
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానన్నారు అని రవి కుమార్ యాదవ్ తెలిపారు . నియోజకవర్గంలోని శనివారం సాయంత్రం కొండాపూర్ డివిజన్ డివిజన్ అంజయ్య నగర్ , సిద్దిక్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, రాజు రవి సాగర్, సంతోష్ , రాజేందర్ రెడ్డి , నాగరాజ్, బళ్ళు, పద్మ , సరోజా రెడ్డి, పార్వతి, నవీన్ రెడ్డి శరణ్య ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాసేవ కోసమే కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని మే 13న జరగనున్న లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థిని భరీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మాటలకు కాలం చెల్లిందన్నారు. తెలంగాణ ప్రజలను ఆ పార్టీ గ్యారెంటీ ల పేరు చెప్పి మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నోటికొచ్చిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కుమార్ యాదవ్ చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తాను రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ఆయన నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి తానే నిధులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని కుమార్ యాదవ్ ఆరోపించారు. గ్రామాల్లోని రైతు వేదికలు, వైకుంఠధామాలు, అంతర్గత రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తేనే కెసిఆర్ ఆ పనులన్నీ చేయగలిగారని చెప్పారు. నరేంద్ర మోడీ నిబద్ధత కలిగిన నాయకుడని మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కుమార్ యాదవ్ కోరారు, 500 సంవత్సరాలుగా సాధ్యం కానీ అయోధ్య ఆలయాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ కి మాత్రమే తగ్గుతుంది అన్నారు. నరేంద్ర మోడీ దేశ రక్షకుడని వారు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా, మొదలగువారు ఈ పాదయాత్ర పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం అందుబాటులో ఉంటాడు

## నిస్వార్థంతో ప్రజా సేవ చేస్తాడు: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి 13,**
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానన్నారు అని రవి కుమార్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గంలోని ఈరోజు హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్ ,హెచ్ఎంటి శాతవాహన హెచ్.యం.టి హిల్స్, నాగార్జున హెూమ్స్, నిజాంపేట్ రోడ్, అల్లాపూర్ సొసైటీ కాలనీలలో స్థానిక కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నరేష్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్ .కృష్ణంరాజు, శేషయ్య, అరుణ్, వేణుగోపాల్ యాదవ్ , కేశవ్ ,సీతారామరాజు , వీరాచారి దేవ్ ,సునీల్ రెడ్డి, వీరు యాదవ్ , నాగరాజు కృష్ణ , బాలాజీ ,నర్సింగ్,సైదమ్మ ,జ్యోతి ,దుర్గ రాజేశ్వరి మొదలగువారితో రవి కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాసేవ కోసమే కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని మే 13న జరగనున్న లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థిని భరీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, రాష్ట్రం లో కాంగ్రెస్ నాయకులు మాటలకు కాలం చెల్లిందన్నారు. తెలంగాణ ప్రజలను ఆ పార్టీ గ్యారెంటీ ల పేరు చెప్పి మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నోటికొచ్చిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కుమార్ యాదవ్ చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తాను రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ఆయన నిలదీశారు. ఇక గత మాజీ కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి తానే నిధులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని కుమార్ యాదవ్ ఆరోపించారు. గ్రామాల్లోని రైతు వేదికలు, వైకుంఠధామాలు, అంతర్గత రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తేనే కెసిఆర్ ఆ పనులన్నీ చేయగలిగారని చెప్పారు. నరేంద్ర మోడీ నిబద్ధత కలిగిన నాయకుడని మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కుమార్ యాదవ్ కోరారు, 500 సంవత్సరాలుగా సాధ్యం కానీ అయోధ్య ఆలయాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ కి మాత్రమే తగ్గుతుంది అన్నారు. నరేంద్ర మోడీ దేశ రక్షకుడని వారు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా, మొదలగువారు ఈ పాదయాత్ర పాల్గొన్నారు.



# ఘనంగా మైసమ్మ పోచమ్మ దేవాలయ శంకుస్థాపన

## శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





**కుత్బుల్లాపూర్ 13, :** జీడిమెట్ల 132 డివిజన్ జయరాం నగర్ లోని మైసమ్మ పోచమ్మ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై చండీ హెూమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో అమ్మవార్ల ఆరాధన ప్రత్యేకమన్నారు. ఇంట్లో ఏ ఆపద వచ్చిన, శుభకార్యం చేపట్టిన ప్రజలంతా మొదట అమ్మవారినే కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జయరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్య హరి, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, దేవాలయ కమిటీ చైర్మన్ నర్సింహులు, సభ్యులు మన్నె నరేష్, ఉపేందర్, రమేష్, రాములు, నాయకులు ముద్దాపురం ప్రభాకర్ గౌడ్, సుధాకర్, కృష్ణ గౌడ్, జ్ఞానేశ్వర్, అరుణారెడ్డి, సమ్మయ్య నేత, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠా మహెూత్సవంలో పాల్గొన్న చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు

**మహేశ్వరం నియోజకవర్గం ఏప్రిల్ 13** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నాదర్ గుల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా విగ్రహ పునః ప్రతిష్ఠా కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్



మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు.
మరియు స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్మోహన్ రెడ్డి, బ్యాంక్ మర్రి నర్సింహారెడ్డి, పేతుళ్ళ ఆనంద్ రెడ్డి, సుబాన్ యాదవ్, బంగారి అశోక్, గడ్డం చిన్నా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సమక్షంలో కాంగ్రెస్‌లోకి మెదక్ బిజెపి నేతలు

**హైదరాబాద్,ఏప్రిల్13:** అధికార పార్టీ కాంగ్రెస్‌లోకి నాయకుల వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇటీవల కొందరు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు చేరగా.. శనివారం బీజేపీ నుంచి మరో ఇద్దరు లీడర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com